క్లుప్తంగా

విజయవంతం చేయాలి

గన్నేరువరం: మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు.గుండ్లపల్లి వద్ద నిర్వహించే బహిరంగ సభకు భారీగా తరలిరావాలన్నారు. సమావేశంలో నాగేశ్వర్‌రెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం



లక్ష్మికి చెక్కు అందిస్తున్న ఎక్సైజ్ అధికారులు

తిమ్మాపూర్: ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ దాసం ప్రభాకర్ గతనెలలో విధి నిర్వహణలోనే గుండెపోటుతో చనిపోయాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని మృతుడి కుటుంబానికి ఆర్థికసాయంగా అందజేశారు. ఈ మేరకు ఎక్సైజ్ భవన్‌లో డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా రూ.5 లక్షల చెక్కును కానిస్టేబుల్ భార్య లక్ష్మీకి అందజేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్ రావు, శ్రీధర్, మహిపాల్ రెడ్డి, పంచక్షారి, గెజిటెడ్ ఆఫీసర్స్ అ ధ్యక్ష, కార్యదర్శులు, చంద్రశేఖర్, తాతాజీ, మినిస్టీరియల్ అధ్యక్ష, కార్యదర్శులు మ నోహర్, పట్టెం శ్రీనివాస్, సహకారం అందించినందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యోగుల కు ధన్యవాదాలు తెలిపారు. టింగో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు, ఎక్సైజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు

హుజూరాబాద్ : పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో శనివారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వార్షికోత్సం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆకుల చందర్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అల్లి మహేందర్, సిబ్బంది రాందాస్, ప్రశాంత్, కుమారస్వామి, ప్రశాంత్, అబ్దుల్ సలీం, అశోక్ తదితరులున్నారు.

సమ్మె నోటీస్ అందజేత



సూపరింటెండెంట్ శ్రీధర్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న జీపీ సిబ్బంది

శంకరపట్నం : ఈనెల 6నుంచి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేయనున్నట్లు గ్రామ పంచాయితీ సిబ్బంది శనివారం మండల పరిషత్ సూపరెండెంట్ శ్రీధర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదన్నారు. జీతాలు అడిగిన కార్మికులను తొలగిస్తున్నారన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల అధ్యక్షుడు కొయ్యడ సమ్మయ్య, మహేందర్, సురేశ్, మధునమ్మ, శంకర్, ఐలమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

పరామర్శ

మానకొండూర్ రూరల్: మండలంలోని లింగాపూర్‌కు చెందిన ఇటీవల పోల్సాని జగన్నాథ రావు అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పితాంబరం, కొమురయ్య, రవి, తాజొద్దీన్, రఘు, క్రాంతి గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్

మానకొండూర్: మండలంలోని నిజాయితీగూడెం గ్రామానికి చెందిన ఎడ్ల రాజిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.16వేలు మంజూరుకాగా చెక్కును సర్పంచ్ బోల్ల మురళి శనివారం అందజేశారు. ఇక్కడ సండేసారి రాజు, గొల్లెన కొంరయ్య పాల్గొన్నారు.

రోడ్లున్నా బస్సులేవీ

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండలంలోని పలు గ్రామాల ప్రజలు
- ఆటోలు, ద్విచక్రవాహనాలపైనే ప్రయాణం..
- బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు విన్నపం



సైకిళ్లపై జంగపల్లిలోని పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినులు

గన్నేరువరం: గతంలో శివారు ప్రాంతాలు మినహా మిగతా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. నేడు ప్రధాన రహదారులు వెంట గ్రామాలకు బస్సు సౌకర్యం కరువైంది. దీంతో సుదూర ప్రాంతాలకు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీంతో పలు గ్రామాలకు వెళ్లాలంటే ఆటోలు, ద్విచక్రవాహనాలపైనే వెళ్తున్నారు. రోడ్లున్నా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో 16 గ్రామాలు..

మండలంలో 16 గ్రామ పంచాయతీలు, ఎనిమిది శివారు పల్లెలు ఉన్నాయి. ఇందులో గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లితో పాటు గన్నేరువరం, చొక్కారావుపల్లె, ఖాసీంపేట, మైలారం, పారువెల్ల గ్రామాలకు మాత్రం ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది. మిగతా గ్రామాలకు ప్రధాన రహదారి ఉన్నా బస్సు సౌకర్య లేదు. ముఖ్యంగా జంగపల్లి, మాదాపూర్, హన్మాజిపల్లె, గోపాల్‌పూర్, పీచుపల్లి, చాకలివానిపల్లె గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు కరువయ్యాయి. యాస్వాడ, సాంబయ్యపల్లె గ్రామాల పరిస్థితి మరీ అధ్వాన్నం. మండలకేంద్రంలోని సమీప గ్రామమైన యాస్వాడ ప్రజలు బస్సు కోసం నాలుగు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోందని వాపోతున్నారు. గుంతమయంగా ఉన్న గ్రామ రహదారి ఇటీవలే నిధులు కేటాయించి మరమ్మతు చేశారు.

విద్యార్థుల అవస్థలు

మండలంలో గన్నేరువరం, జంగపల్లి ఎక్స్‌రోడ్డులో జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. గన్నేరువరం పాఠశాలకు ఖాసీంపేట, పారువెల్ల, మైలారం, సాంబయ్యపల్లె, చాకలివానిపల్లె, యాస్వాడ, చొక్కారావుపల్లె గ్రామాల విద్యార్థులు.. జంగపల్లి ఎక్స్‌రోడ్డులో ఉన్న పాఠశాలకు హన్మాజిపల్లె, గోపాల్‌పూర్, జంగపల్లి, మాదాపూర్, పీచుపల్లి, గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లె గ్రామాలకు చెందిన విద్యార్థుల వెళ్తుంటారు. జంగపల్లి పాఠశాలకు ఆయాగ్రామాల నుంచి బస్సు సౌకర్యం లేక ఆటోలు, సైకిళ్లు, కాలినడకన వెళ్తున్నారు. ఈ పాఠశాలకు వెళ్లేందుకు గుండపల్లి, గునుకులకొండాపూర్, చీమలకుంటపల్లె గ్రామాల విద్యార్థులు దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం వెళ్లవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే పాఠశాలకు వెళ్లేందుకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

గుండ్లపల్లి వరకు వాహనాలపైనే..

మండలంలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో బెజ్జంకి, కరీంనగర్‌లోని ప్రైవేట్ విద్యా సంస్థలకు వెళ్తున్నారు. గుండ్లపల్లి స్టేజీలో మాత్రమే బాలికల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉంది. దీంతో ఆయా గ్రామాల విద్యార్థులు గుండ్లపల్లి స్టేజీకి వివిధ వాహనాల్లో కళాశాలలకు వెళ్తున్నారు.

సైకిల్‌పైనే పాఠశాలకు వెళ్తున్నా



నేను పదో తరగతి చదువుతున్నా. గ్రామంలో ఉన్నత పాఠశాల లేకపోవడంతో జంగపల్లి ఎక్స్ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆటో లేదా సైకిల్‌పై వెళ్తున్నా. వర్షాలు పడినప్పుడు ఆటోలు, సైకిళ్లపై పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. కరీంనగర్ నుంచి గుండ్లపల్లి, జంగపల్లి మీదుగా గన్నేరువరం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది.

– తాళ్లపల్లి భార్గవి, తొమ్మిదో తరగతి, గుండ్లపల్లి

బస్సు సౌకర్యం కల్పించాలి



మండల సమీపంలోని యాస్వాడ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఆటోలు కూడా లేవు. దీంతో పలుగ్రామాలకు పనినిమిత్తం వెళ్లాలంటే ద్విచక్రవాహనాలు, కాలి నడకనే వెళ్తున్నాం. ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

– సోమిరెడ్డి రాజిరెడ్డి, యాస్వాడ గ్రామ రైతు

కుల సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



కుల సంఘం భవనం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: బడుగుల అభివృద్ధితో పాటు, కులసంఘాల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని బూర్గుపల్లిలో రూ.27లక్షల 20 వేలతో నిర్మించనున్న మున్నూరు కాపు, రజక, అంబేద్కర్ సంఘం భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తుందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మతు పనులు, నూతన గ్రామ పంచాయతీలకు సొంత భవనం నిర్మాణాలకు నిధులు మంజూరు చేసామన్నారు. రైతు వేదికలు నిర్మించామని, ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగి రమ్య మహిపాల్‌రావు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

4,5న క్రీడా పాఠశాలల్లో ఎంపిక పోటీలు

జమ్మికుంట: జమ్మికుంట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 2023–24 విద్యా సంవత్సరానికి 4, 5వ తరగతి క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఈనెల 4,5 వ తేదీల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, జనన ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈనెల 3న పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9705113132లో సంప్రదించాలని ఎంఈవో పేర్కొన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 4,5 తేదీల్లో 2023–24 విద్యాసంవత్సరానికి గాను 4,5 తరగతుల విద్యార్థులకు క్రీడాపాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సీహెచ్. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9573851514 నంబర్‌లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాల్నారు.

రామడుగు: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 4, 5వ, తేదీల్లో మండలస్థాయి క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. ఈ నెల 4న నాలుగో తరగతి విద్యార్థులకు, 5న ఐదో తరగతి విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 మంది క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9948749943 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు



బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

తిమ్మాపూర్: ఐదేళ్లకోసారి నిర్వహించే పెద్ద పట్నాల పండుగ సందర్భంగా అలుగునూర్‌లో శనివారం ఇంటికో బోనంతో ముదిరాజ్‌లు అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. సంఘం అధ్యక్షుడు సిల్ల రాములు ఇంట్లో మొదటి బోనాన్ని కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ నెత్తిన ఎత్తుకొని వేడుకను ప్రారంభించారు. డప్పుచప్పుళ్లు.. డీజే సౌండ్స్ నడుమ బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. ఆదివారం ఆలయంలో పెద్దమ్మ పట్నాల వేడుకను ఘనంగా నిర్వహించనుండగా పలువురు ప్రముఖులు పాల్గొని, అమ్మవారికి దర్శించుకోనున్నట్లు అధ్యక్షుడు రాములు తెలిపారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



రామడుగు : వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ డే, పోస్టల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాధురి, గోపాల్‌రావుపేట పోస్టుమెన్ పంజాల శేఖర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి రాంపల్లి శ్రీనివాస్, పీజెడ్‌సీ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్లు ముదుగంటి రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోట్ల మల్లేశం, మోహన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చిగురుమామిడి : సిబ్బందిని సన్మానిస్తున్న మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్

చిగురుమామిడిలో..

చిగురుమామిడి: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో దినసరి, కాంటింజేన్సీ వేతనాల కింద పనిచేస్తున్న ఎల్లయ్య, స్వరూపకు నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు కార్తీక్, మాధురి, నిర్మల, సదీప్‌రెడ్డి పాల్గొన్నారు.



చొప్పదండి: వైద్యులను సన్మానిస్తున్న ఆర్ఎంపీలు

చొప్పదండి: డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు విశ్రాంత వైద్యుడు విక్రమ్ పవార్‌ను ఘనంగా సన్మానించారు. ఆర్ఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు రమాదేవి, రాజేశ్‌ను సన్మానించారు. పీహెచ్‌సీలో వైద్యులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. మల్లేశం, మ్యాకల తిరుపతి, బోడ ఎల్లారెడ్డి, దూస రాము, మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, తదితరులు పాల్గొన్నారు. పోస్టల్ డే సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు పోస్టల్ అధికారులను సన్మానించారు.

మోదీ పాలనలో ప్రజలకు లబ్ధి

మానకొండూర్: మోదీ పాలనలో ప్రజలకు లబ్ధి చేకూరిందని తమిళనాడు స్వల్పకాలిక మండల్ విస్తారక్ వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని బీజేపీ మండల శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం శనివారం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు మేరా బూత్ సబ్సే మజ్బూత్ అనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు. అంతకుముందు మానకొండూర్, లింగాపూర్, ఖాదర్‌గూడెం, చెంజర్ల, ముంజంపల్లి, గ్రామాల్లో బూత్ పరిశీలన చేశారు. ఇంటింటా బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీన్, బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, సొల్లు అజయ్‌వర్మ ఆయనను శాలువాతో సన్మానించారు. తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేశ్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషిచేయాలి

ఇల్లందకుంట: రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పోలింగ్ బూత్ కార్యవర్గం, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలతో మేరాబూత్ సబ్‌సే మస్బూత్ కార్యక్రమం నిర్వహించారు. తమిళనాడుకు చెందిన వెబ్రీవెల్ మురుగన్ హాజరయ్యారు. శక్తికేంద్రం ఇన్‌చార్జి మట్ట పవన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాజు, సంపత్, భరత్, అరవింద్ రెడ్డి, పుట్ట మల్లయ్య పాల్గొన్నారు.



మానకొండూర్ : ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

జమ్మికుంట: ఇంటింటికి ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని తమిళనాడుకు చెందిన అల్పకాలిక విస్తారక్ రాధాకిషన్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట, కొత్తపల్లి పరిధిలోని 6బూత్‌లతో పర్యటించారు. పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేశ్ పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మోడం రాజు, కైలాస కోటి గణేశ్, రామ్, రామస్వామి, ఇల్లందుల శ్రీనివాస్ సభ్యులు పాల్గొన్నారు.

గంగాధర: మేరే బూత్ సబ్‌సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చర్లపల్లి ఎన్, చర్లపల్లి ఆర్, ర్యాలపల్లి, బూర్గుపల్లి, కోట్ల నర్సింహులపల్లి, సర్వారెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రభుత్వ పథకాలపై తమిళనాడు నుంచి వచ్చిన స్వల్పకాలిక విస్తారక్ శివరామన్ అవగాహన కల్పించారు. నాయకులు పెరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, రేండ్ల శ్రీనివాస్, బొమ్మకంటి రాజిరెడ్డి, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో యువకుడి మృతి

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన ఆవుల నరేశ్ (35) జ్వరంతో శనివారం మృతిచెందాడు. ఐదు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చాడు. శుక్రవారం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తగా తిరిగి ఆస్పత్రికి తీసుకెళ్లారు పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సర్పంచ్ రావుల రమేశ్, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పరామర్శించారు. మృతుడికి భార్య, ఆరేళ్ల కుమార్తె, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు.

సర్పంచ్ ఫిర్యాదు



నేషనల్ బీసీ కమిషన్ వైస్ చైర్మన్ ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్

హుజూరాబాద్ రూరల్ : సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై పట్ల అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని నేషనల్ బీసీ కమిషన్ వైస్ చైర్మన్ హంసరాజ్ గంగరాజుకు సర్పంచ్ బింగి కరుణాకర్ ఫిర్యాదు చేశారు. మండలంలోని రంగాపూర్‌లో అక్రమంగా నిర్మించిన ఇంటిని హైకోర్టు ఆదేశానుసారం కూల్చివేస్తే ఇంటి విషయంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని శనివారం నేషనల్ బీసీ కమిషన్ వైస్ చైర్మన్‌కు సర్పంచ్ ఫిర్యాదు చేశారు. ఆయన వెంట చెల్పూర్ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ ఉన్నారు.

నూతన కమిటీ నియామకం



నూతన కమిటీ సభ్యులు

గన్నేరువరం : లయన్స్‌క్లబ్ గన్నేరువరం అధ్యక్షుడిగా కాంతాల కొండల్ రెడ్డి శనివారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి రవి, ప్రధాన కారదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా ప్ర భాకర్, రాజిరెడ్డి, జోన్ చైర్ పర్సన్‌గా సునీల్, లియో చైర్ పర్సన్‌గా శ్రీనివాస్, రూరల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి గంప వెంకన్న, తదితరులను నియమించారు.

‘కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి’

సైదాపూర్: కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అభివృద్ధిపై ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు పట్టింపులేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుజ్జులపల్లిలో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సమస్యలు తెలుసుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కేవలం కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. గురుకుల పాఠశాల సైదాపూర్ నుంచి హుజూరాబాద్‌కు తరలిపోయిందని, గ్రామాలకు ఒక్క తారురోడ్డు వేయలేదన్నారు. వచ్చే ఎనికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు చేయనున్న పనులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

‘అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి’

మానకొండూర్ రూరల్: సీఎం కేసీఆర్ అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని తహసీల్దాదర్ కార్యాలయం ఎదుట అనాథ అరిగోస దీక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు ప్రత్యేక గురుకులాలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అనాథ పిల్లల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నవీన్, కార్యకర్తలు అనిల్, దుర్గయ్య, మల్లయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- కొనసాగుతున్న నిరాహార దీక్ష

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్ష కొనసాగుతోంది. మండల ఏర్పాటుకు గ్రామస్తులు మండల సాధన కమిటీ ఏర్పాటు చేసి ఏప్రిల్ 30 నుంచి చేపట్టిన నిరాహార దీక్షలు 63వ రోజుకు చేరుకున్నాయి.